ఈనెల 23 నుంచి డీఎస్ స్మారక క్రీడలు

ఖలీల్‌వాడి, సెప్టెంబర్ 11 : నిజామాబాద్ స్పోర్ట్స్ ప్రమోషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ధర్మపురి శ్రీనివాస్ స్మారక క్రీడాపోటీలను ఈనెల 23 నుంచి 27వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు మాజీ మేయర్, కాంగ్రెస్ నాయకుడు ధర్మపురి సంజయ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఆయన స్వగృహంలో బుధవారం విలేకరులతో మాట్లాడారు. జిల్లా క్రీడా అథారిటీ మైదానంలో పోటీలు ఉంటాయని, పాఠశాల, కళాశాలల విద్యార్థులు ఈనెల 15వ తేదీలోగా https://ds-memorial-tournament.infoలో లేదా 9440066250 (విద్యాసాగర్‌రెడ్డి), 9440007004 (రమేశ్) వాట్సాప్ నంబర్ల ద్వారా పేర్లు నమోదుచేసుకోవాలని సూచించారు. ప్రథమ బహుమతిగా రూ.5 వేలు, ద్వితీయ బహుమతిగా రూ. 2 వేలు అందజేస్తామని చెప్పారు.

ఆరోగ్య అంశాలపై అవగాహన

ఖలీల్‌వాడి/ ఇందల్వాయి, సెప్టెంబర్ 11 : వైద్యారోగ్య శాఖ, ఐసీడీఎస్ మహిళా సాధికారిత కేంద్రం నగరంలోని చంద్రశేఖర్ కాలనీలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో ఆరోగ్య అంశాలపై బుధవారం అవగాహన కల్పించారు. డీహెచ్‌ఈ స్వామి సులోచన.. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. బ్యాలెన్స్‌డ్ డైట్, రక్తహీనత, డీ వార్మింగ్ వ్యక్తిగత పరిశుభ్రత, గుడ్ టచ్ – బ్యాడ్ టచ్, జీవన నైపుణ్యాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ మహిళా సాధికారిక కేంద్రం సభ్యులు పుష్ప, కవిత, పాఠశాల హెచ్‌ఎం రమాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇందల్వాయి మండలంలోని సిర్నాపల్లిలో పోషణ్ అభియాన్ వారోత్సవాల్లో భాగంగా పౌష్టికాహారంపై అంగన్‌వాడీ టీచర్లు, ఐకేపీ సిబ్బంది పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. పౌష్టికాహార వస్తువులను ప్రదర్శించి, గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు.

జిల్లా స్థాయి ఖోఖో పోటీల్లో చందూర్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ నరేశ్ కుమార్

చందూర్, సెప్టెంబర్ 11 : జిల్లా స్థాయి ఖోఖో పోటీల్లో చందూర్ మైనార్టీ విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. నిజామాబాద్ ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 9,10వ తేదీల్లో 38 జట్లు పాల్గొనగా.. చందూర్ పాఠశాల విద్యార్థులు మొదటి స్థానంలో నిలిచారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ నరేశ్‌కుమార్, గ్రామస్తులు బుధవారం అభినందించారు.

రూ.లక్షా96వేలు చోరీ

నవీపేట, సెప్టెంబర్ 11: మండలంలోని జన్నేపల్లి సిండికేట్ బ్యాంక్ నుంచి డబ్బులు డ్రా చేసుకొని వెళ్తున్న వారి నుంచి లక్షా96 వేల నగదును ఓ దొంగ దొంగిలించుకుపోయాడని ఎస్సై వినయ్ తెలిపారు. మండలంలోని వల్లభాపూర్ గ్రామానికి చెందిన చిన్నయ్య దంపతులు బుధవారం సిండికేట్ బ్యాంక్‌లో డబ్బులు డ్రా చేసుకున్నారు. ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తుండగా.. గుర్తు తెలియని వ్యక్తి వచ్చి డబ్బులు లాక్కొని పారిపోయాడు. చిన్నయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నామని ఎస్సై తెలిపారు.

ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవ ర్యాలీ

ర్యాలీని ప్రారంభిస్తున్న ఇండియన్ సైకియాట్రిక్ సొసైటీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ శ్రీధర్ రాజు

ఖలీల్‌వాడి, సెప్టెంబర్ 11 : ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) నిజామాబాద్, రాష్ట్ర మెంటల్ హెల్త్ కమిటీ, ఇండియన్ ఫిజియాట్రిక్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవ ర్యాలీ, అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ర్యాలీ అనంతరం పాత కలెక్టర్ గ్రౌండ్ ప్రాంగణంలో కరపత్రాలను ఇండియన్ సైకియాట్రిక్ సొసైటీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ వై.శ్రీధర్ రాజు ఆవిష్కరించారు. యువత మానసిక అనారోగ్యంతో, జీవితంలో ఏదో కోల్పోయామని, క్షణికావేశంతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలను గమనిస్తూ ఉండాలని, డిప్రెషన్‌లోకి వెళ్తే మానసిక వైద్యులను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యులు దామోదర్‌రావు, శ్రీశైలం, రాజేంద్రప్రసాద్, విశాల్ ఆకుల, శ్రీధర్‌రాజు, జార్జి రెడ్డి, కరుణాకర్, చక్రపాణి, జీవన్‌రావు పాల్గొన్నారు.

అధ్యాపకుడు సుధాకర్‌గౌడ్‌ను అభినందిస్తున్న రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యాదగిరి

ఉత్తమ అధ్యాపకుడికి రిజిస్ట్రార్ అభినందన

డిచ్‌పల్లి, సెప్టెంబర్ 11 : రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డును అందుకున్న దక్షిణ ప్రాంగణ అధ్యాపకుడు డాక్టర్ సుధాకర్ గౌడ్‌ను టీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యాదగిరి బుధవారం అభినందించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అవార్డు అందుకోవడంపై శాలువాతో సత్కరించి, అభినందించారు. కార్యక్రమంలో అకడమిక్ సెల్ డైరెక్టర్ గంటా చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మండపాల వద్ద పూజలు, అన్నదానం

టీయూలోని మండపం వద్ద పూజల్లో పాల్గొన్న రిజిస్ట్రార్ యాదగిరి, అధ్యాపకులు తదితరులు

చందూర్/ సుభాష్‌నగర్/ డిచ్‌పల్లి/ ధర్పల్లి/జక్రాన్‌పల్లి/ సిరికొండ/ ఇందల్వాయి/ వేల్పూర్/ శక్కర్‌నగర్, సెప్టెంబర్ 11: వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జిల్లాలోని వివిధ మండపాల వద్ద బుధవారం ప్రత్యేక పూజలు, అన్నదానం చేపట్టారు. బుధవారం రాధాష్టమి పురస్కరించుకొని రైల్వే గేట్ సార్వజనిక్ గణేశ్ మండలిలో వినాయక విగ్రహాన్ని చందనంతో అలంకరించారు. ఆలయ అర్చకుడు పశుపతి శర్మ ఆధ్వర్యంలో పూజలు కొనసాగాయి.

ఠాణాగల్లీలో వైశ్యరత్న గణేశ్ మండలి 101వ వార్షికోత్సవాల్లో భాగంగా భజనలు నిర్వహిస్తున్నారు. 12న భక్తిపాటల పోటీలు, 13న సామూహిక కుంకుమార్చన, 14న లక్ష పుష్పార్చన, 15న ఇందూరు గోసేవా సమితి ఆధ్వర్యంలో గోపూజ, 16న భక్తి క్విజ్, 17న గణేశ్ నిమజ్జన శోభాయాత్ర ఉంటుందని మండలి అధ్యక్షుడు వీరమల్లి రమేశ్‌గుప్తా, కార్యదర్శి ప్రసాద్‌గుప్తా తెలిపారు. జిల్లా కేంద్రంలోని శ్రద్ధానంద్ గంజ్ భూమాత సంఘం గణేశ్ మండపం వద్ద అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ..నాయకులతో కలిసి పూజలు నిర్వహించి, అన్నదానం చేశారు. డిచ్‌పల్లిలోని టీయూలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద రిజిస్ట్రార్ యాదగిరి బుధవారం పూజలుచేశారు. కార్యక్రమంలో ఆడిట్ సెల్ డైరెక్టర్ గంటా చంద్రశేఖర్, చీఫ్ వార్డెన్ మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు. వేల్పూర్‌లో గాంధీ యూత్, రజక సంఘం ఆధ్వర్యంలో భారీ వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. బోధన్ పట్టణంలోని ఎల్‌బీఎస్ నగర్‌లో చిన్నారులు బాల గణపతిని ప్రతిష్ఠించారు. బుధవారం అన్నదానం ఏర్పాటు చేశారు.

'జీపీ కార్మికులకు వేతనాలు అందజేయాలి'

ఐఎఫ్‌టీయూ నాయకులతో కలిసి ఎంపీడీవోకు వినతిపత్రం అందజేస్తున్న జీపీ కార్మికులు కార్మికులు

సిరికొండ, సెప్టెంబర్ 11 : జీపీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే అంజేయాలని జీపీ కార్మికులు డిమాండ్ చేశారు. సిరికొండలో ఐఎఫ్‌టీయూ నాయకులతో కలిసి ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లి ఎంపీడీవో చందర్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ నాయకుడు రమేశ్ డిమాండ్ చేశారు. మాట్లాడుతూ.. జీపీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న 8 నెలల వేతనాలు అందజేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేయాలని పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు.

ఆర్టీసీ బస్సు సర్వీసులను పెంచాలి

డిపో మేనేజర్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న పీవోడబ్ల్యూ, పీడీఎస్‌యూ, పీవైఎల్ నాయకులు

ఖలీల్‌వాడి, సెప్టెంబర్ 11 : ఆర్టీసీ బస్సు సర్వీసులను పెంచడంతో పాటు సిబ్బందిని నియమించాలని పీవోడబ్ల్యూ, పీడీఎస్‌యూ, పీవైఎల్ ఆధ్వర్యంలో నిజామాబాద్ డిపో మేనేజర్ ఆనంద్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. తాడెం, మోపాల్, కులాస్‌పూర్, కంజర, ముల్లంగి, ఘన్‌పూర్, డిచ్‌పల్లి బస్టాండ్ వరకు బస్సు సర్వీసులను పెంచాలని పేర్కొన్నారు. సిర్పూర్, ముదక్‌పల్లి, బాడ్సి, సింగంపల్లి గ్రామాల్లో విద్యార్థులు సకాలంలో కళాశాలలకు చేరేలా బస్సులు నడపాలని కోరారు. సిబ్బందిని కూడా నియమించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కె.సంధ్యారాణి, డాక్టర్ కర్క గణేశ్, సాయిబాబా, లలిత, సువర్ణ, భాగ్య, భూలక్ష్మి, లావణ్య, నాగమణి, పాల్గొన్నారు.

కోటగిరిలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు

కోటగిరి, సెప్టెంబర్ 11 : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్ర కమ్యూనిస్టులదేనని సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ అన్నారు. మండలకేంద్రంలోని ముదిరాజ్‌భవన్‌లో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట 76వ వార్షికోత్సవ సభను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూమికోసం జరిగిన పోరాటంలో 4 వేల మంది సీపీఐ కార్యకర్తలతోపాటు మరెందరో ప్రాణాలు పోగొట్టుకున్నారని, వారి పోరాట ఫలితంగానే 3500 గ్రామాలు వెట్టి చాకిరి నుండి విముక్తి అయ్యాయని తెలిపారు. ఈ నెల 11 నుంచి 17 వరకు 76వ వార్షికోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా సెప్టెంబర్ 17న పోరాట దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలన్నారు. సమావేశంలో సీపీఐ బాన్సువాడ నియోజకవర్గ ఇన్‌చార్జి దుబాస్ రాములు, విఠల్‌గౌడ్, నల్ల గంగాధర్, నాగిరెడ్డి, శంకర్, హనుమాండ్లు, తోట సాయిలు, కప్ప వీరేశం, శివరాజ్ పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

- **ఎస్ఎన్‌పురం కేజీబీవీ తనిఖీ -** రుద్రూర్, సెప్టెంబర్ 11 : వర్ని మండలం ఎస్ఎన్‌పురంలోని కస్తూర్బా బాలికల పాఠశాలను తహసీల్దార్ సాయిలు, ఎంపీడీవో వెంకటేశ్ బుధవారం తనిఖీ చేశారు. విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, వంటశాల, వంట సామగ్రిని పరిశీలించారు.
- **భగవద్గీత గ్రంథాల అందజేత -** సుభాష్‌నగర్, సెప్టెంబర్ 11 : వినాయక నవరాత్రులను పురస్కరించుకొని భగవద్గీత పుస్తకాలను అందజేస్తున్నట్లు శబ్ద తరంగిణి వ్యవస్థాపక అధ్యక్షుడు పేర్ల దయానంద్ తెలిపారు. బుధవారం పలువురికి పుస్తకాలను అందజేశారు. ఇప్పటివరకు 116 పైగా భగవద్గీత గ్రంథాలను ఉచితంగా అందజేసినట్లు ఆయన తెలిపారు.
- **ఘనంగా రాధాష్టమి -** సుభాష్‌నగర్, సెప్టెంబర్ 11 : రాధాష్టమి సందర్భంగా నగరంలోని ఇస్కాన్ కేంద్రంలో సుభద్ర, రాధాకృష్ణులకు ఇస్కాన్ జిల్లా అధ్యక్షుడు సిద్ధ బలరామ్ దాస్ బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. విష్ణు, కృష్ణ సహస్రనామం, భగవద్గీత పారాయణం తదితర కార్యక్రమాలు నిర్వహించారు.
- **దోమల మందు పిచికారీ -** కోటగిరి/ సారంగపూర్, సెప్టెంబర్ 11 : కోటగిరిలోని అన్ని కాలనీల్లో ఫాగింగ్ మిషన్ ద్వారా దోమల మందును ఇన్‌చార్జి ఎంపీడీవో, గ్రామ ప్రత్యేకాధికారి చందర్ బుధవారం పిచికారీ చేయించారు. కోటగిరి జీపీ ద్వారా ఫాగింగ్ మిషన్ కొనుగోలు చేసినట్లు తెలిపారు. రూరల్ మండలంలోని పాల్దా గ్రామంలో ఫాగింగ్ మిషన్ సహాయంతో దోమల మందును జీపీ కార్మికులు పిచికారీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీవో ఎక్బాల్ పరిశీలించి, సూచనలు చేశారు. ఎంపీవో వెంట కార్యదర్శి ధీరేందర్ ఉన్నారు.
- **రుణమాఫీ కాని రైతుల దరఖాస్తుల స్వీకరణ -** కోటగిరి, సెప్టెంబర్ 11 : రేషన్‌కార్డు లేకపోవడంతో రుణమాఫీ కాని రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నామని మండల వ్యవసాయాధికారి శ్రీనివాసరావు తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని సూచించారు.
- **వినాయక విగ్రహం పరిశీలన -** వినాయక్‌నగర్, సెప్టెంబర్ 11 : నగరంలోని ఓ మండపం వద్ద వినాయక విగ్రహాన్ని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా బుధవారం పరిశీలించారు. విగ్రహం చేతులు, కిరీటం ధ్వంసం కావడంతో ఏసీపీతో మాట్లాడారు. పోలీసుల పెట్రోలింగ్, బందోబస్తు పెంచాలని కోరారు. ఎమ్మెల్యే వెంట రెండోటౌన్ ఎస్సై యాసిన్ అరాఫత్, బీజేపీ నాయకులు ఉన్నారు.
- **నేడు పోషణ అభియాన్ -** ధర్పల్లి, సెప్టెంబర్ 11 : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నేడు (గురువారం) నిర్వహించే పోషణ అభియాన్ కార్యక్రమానికి మహిళలు తరలిరావాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బుజ్జి బుధవారం ఒక ప్రకటనలో కోరారు. మధ్యాహ్నం 12.30 గంటలకు కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు.
- **పారిశుద్ధ్య పనుల పరిశీలన -** ధర్పల్లి, సెప్టెంబర్ 11 : మండలంలోని మైలారంలో పారిశుద్ధ్య పనులను ఎంపీడీవో బాలకృష్ణ బుధవారం పరిశీలించారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో ప్రజలు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, పంచాయతీ కార్మికులు పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. అనంతరం రామడుగు గ్రామ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని, సల్లగరిగె, గోవిందుపల్లి గ్రామాల్లోని పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు.
- **పేకాటరాయుళ్ల అరెస్టు -** కోటగిరి, సెప్టెంబర్ 11 : మండలంలోని కొత్తపల్లి గ్రామశివారులో పేకాడుతున్న వారిని బుధవారం పట్టుకున్నట్లు ఎస్సై సందీప్ తెలిపారు. ఎస్సై తెలిపిన కథనం ప్రకారం.. కొత్తపల్లి శివారులో పేకాడుతున్నారన్న సమాచారం మేరకు దాడులు నిర్వహించి, ముగ్గురిని అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. వారి నుంచి రూ.5,520 వేల నగదుతోపాటు మూడు సెల్‌ఫోన్లు, ఒక ద్విచక్రవాహనం స్వాధీనం చేసుకొని, కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.
- **మొక్కలు నాటిన యువకులు -** ఇందల్వాయి, సెప్టెంబర్ 11 : మండలంలోని నల్లవెల్లిలో ఫ్రంట్‌లైన్ వారియర్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. మన ఊరు – మన ప్రకృతిలో భాగంగా కార్యక్రమాన్ని చేపట్టి, మొక్కలు నాటారు. అనంతరం మాజీ సర్పంచ్ నోముల విజయాలక్ష్మారెడ్డి.. యూత్‌సభ్యులతో కలిసి ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేశారు.

'ప్రభుత్వ భూములను కాపాడాలి'

భీమ్‌గల్, సెప్టెంబర్ 11: ప్రభుత్వ భూములను కాపాడాలని కోరుతూ మండలంలోని కుప్కల్ గ్రామస్తుడు తహసీల్ కార్యాలయంలో బుధవారం వినతిపత్రం అందజేశారు. గ్రామంలో కొందరు ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నారని వినతిపత్రంలో పేర్కొన్నాడు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరాడు.

ఆర్థిక సహాయం అందజేత

మోర్తాడ్, సెప్టెంబర్ 11: మండలంలోని దొన్కల్ గ్రామానికి చెందిన సాయికి రూ.ఐదువేల ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ నాయకులు బుధవారం అందజేశారు. సాయి భార్య అనారోగ్యానికి గురికావడంతో వైద్య ఖర్చుల నిమిత్తం నాయకుడు సునీల్‌కుమార్ పంపించిన నగదును బాధితుడికి అందజేసినట్లు చెప్పారు.

మహాలడ్డూ ఊరేగింపు

లడ్డూకు స్వాగతం పలుకుతున్న మహిళలు

భీమ్‌గల్, సెప్టెంబర్ 11: మండల కేంద్రంలోని ఎర్రోడుగల్లీ గణేశ్ మండలి ఆధ్వర్యంలో గణపతి మహాలడ్డూను బుధవారం ఊరేగించారు. హనుమాన్ ఆలయంలో పూజలు చేసిన అనంతరం మంగళ హారతుల తో ఊరేగింపుగా మండపం వద్దకు చేరుకున్నారు. మండపం వద్ద కుంకుమార్చన నిర్వహించారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు వంశీ, కృష్ణ, నర్సయ్య, రాజు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Nizamabad Branch-I, Dist. Nizamabad** agreed to accord Loan to **Edagotti Prasad** S/o Edagotti Gangaram, Aged 33 Yrs, Occ:Business, R/o H.No.2-106/2, Chikli (V) Makloor (M), Nizamabad (Dist) (Borrower / Property holder) mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.
Hence this notice

SCHEDULE OF THE PROPERTY

All that the Existing Hut Roofed Residential House with Open place, bearing Gram Panchayat Number (2-106/1), situated at Chikli Village, Mandal Makloor, District Nizamabad, admeasuring total area **(230.00)** Sq. Yards or **(192.30)** Sq. Meters and Hut Roofed Plinth Area **(100.00)** Sq Feets, within the Gram Panchayat Limits of Chikli Village, Registration Sub District Nizamabad (Rural) and Registration District Nizamabad. Total Area (230.00) Sq. Yards or (192.30) Sq.Meters
Hut Roofed Plinth Area: (100.00) Sq.Feets
Bounded by : North: House of Sri. Edagotti Prasad,**South** :Canal Boundary ,**East:** Road (Navipet to. Nandipet),**West:** Canal Boundary
Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhash Nagar, Nizamabad, Cell:98480 94409

విద్యార్థులకు సాహిత్య ప్రశంసాపత్రాలు అందజేత

ప్రశంసా పత్రాలు అందుకున్న విద్యార్థులు

ఏర్గట్ల, సెప్టెంబర్ 11: ఏర్గట్ల జడ్పీ ఉన్నత పాఠశాల 50మంది విద్యార్థులకు హెచ్‌ఎం కృష్ణాచారి సాహిత్య శిక్షణ కార్యశాల రిసోర్స్ పర్సన్ ప్రవీణ్ శర్మతో కలిసి సాహిత్య ప్రశంసా పత్రాలను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ.. పత్తిపాక ఫౌండేషన్, గరిపెల్లి ట్రస్ట్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా 30 సాహిత్య శిక్షణ కార్యశాలలు ఉన్నాయని, అందులో ఒకటి తమ పాఠశాలలో ఉన్నట్లు తెలిపారు. సాహిత్యం, కవిత, కథలపై శిక్షణ తీసుకొని, ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశామన్నారు. ఉపాధ్యాయులు మునీరుద్దీన్, రాజశేఖర్, శ్రీనివాస్, రాజ నర్సయ్య, రాజేందర్, పవన్, విజయ్, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

అక్రమ రుణాలపై విచారణ

విచారణ చేపడుతున్న అధికారి

వేల్పూర్, సెప్టెంబర్ 11: మండలంలోని పడిగెల్ సొసైటీలో రైతులపై ఉన్న అక్రమ రుణాలపై అధికారులు బుధవారం విచారణ చేపట్టారు. నిజామాబాద్ కో–ఆపరేటివ్ సహకార సంఘం స్పెషల్ అధికారి మురళి ఆధ్వర్యంలో దర్యాప్తు ప్రారంభించారు. పలువురు రైతులతో మాట్లాడి వివరాలు నమోదు చేసుకున్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని ఆయన తెలిపారు.

నిమజ్జన కేంద్రాల వద్ద ఏర్పాట్లు చేయాలి

బోధన్‌లో ఏర్పాట్లను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ వికాస్ మహతోష్

- ఇబ్బందులు లేకుండా చూడాలి
- చెరువులు, కుంటలను పరిశీలించిన అధికారులు

బోధన్, సెప్టెంబర్ 11: బోధన్ పట్టణంలో వినాయకులను నిమజ్జనం చేసే ప్రాంతాలను సబ్ కలెక్టర్ వికాస్ మహతోష్ పోలీసు, రెవెన్యూ అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో, శక్కర్‌నగర్‌లో ఉన్న బావులతోపాటు రుద్రూర్ రోడ్డులోని పసుపువాగును పరిశీలించి, అక్కడ చేపట్టే సౌకర్యాలను మున్సిపల్, రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. చిన్న విగ్రహాలను బావుల్లో, పెద్ద విగ్రహాలను పసుపు వాగులో నిమజ్జనం చేయిస్తామని కౌన్సిలర్ తూము శరత్‌రెడ్డి ఆయనకు వివరించారు. అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ విఠల్, ఏసీపీ శ్రీనివాస్, రూరల్ సీఐలు వి.వెంకట నారాయణ, కోల నరేశ్, మున్సిపల్ ఏఈ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

నీలాలో..

రెంజల్, సెప్టెంబర్ 11: మండలంలోని నీలా గ్రామంలో 13న చేపట్టే వినాయక నిమజ్జన శోభాయాత్ర మార్గాన్ని రెంజల్ ఎస్సై సాయన్న, కార్యదర్శి సాయిలు బుధవారం పరిశీలించారు. శుక్రవారం ఆర్ధరాత్రి దాటే వరకు కొనసాగే నిమజ్జన శోభాయాత్ర దారికి పొడవునా, చెరువు వద్ద (డేలైట్)విద్యుత్ దీపాలు, గజ ఈతగాళ్లను ఏర్పాటు చేసే పనిలో పోలీసులు, జీపీ అధికారులు, సిబ్బంది నిమగ్నమయ్యారు.

ఆర్మూర్‌లో..

ఆర్మూర్‌టౌన్, సెప్టెంబర్ 11: పట్టణంలోని వినాయకులను నిమజ్జనం చేసే గూండ్ల చెరువును అడిషనల్ డీసీపీ బస్వారెడ్డి, ఆర్డీవో రాజాగౌడ్ పరిశీలించారు. మండపాల నిర్వాహకులు పోలీసుల సూచనలు తప్పకుండా పాటించాలన్నారు. కార్యక్రమంలో బల్దియా కమిషనర్ రాజు, తహసీల్దార్ గజానన్, ఎస్‌హెచ్‌వో రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాల్కొండలో..

బాల్కొండ, సెప్టెంబర్ 11: బాల్కొండలోని పెద్ద చెరువులో నిమజ్జనోత్సవ ఏర్పాట్లను సీఐ శ్రీధర్, ఎస్సై నరేశ్, పంచాయతీ కార్యదర్శి రజనీకాంత్‌రెడ్డి ట్రాన్స్‌కో అధికారులతో కలిసి పరిశీలించారు. నిమజ్జనం భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ప్రజలకు సూచించారు.

ముసురుకుంటను..

మాక్లూర్, సెప్టెంబర్ 11: మాక్లూర్ మండలంలోని బోర్గాం(కే) పరిధిలో ఉన్న ముసురుకుంటను జడ్పీ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు పరిశీలించారు. నిజామాబాద్ నగరంలోని ముబారక్‌నగర్, గంగాస్థాన్ ఫేజ్ 1,2 వినాయకులను నిమజ్జనం చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ దివ్యభారతి, పలువురు అధికారులు, ప్రొద్దుటూర్ టవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి, ముబారక్‌నగర్ వీడీసీ అధ్యక్షుడు భూమాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ముసురుకుంట చెరువును పరిశీలిస్తున్న జడ్పీ మాజీ చైర్మన్

నీలాలో గుంతలను పూడ్చివేయిస్తున్న అధికారులు

మాక్లూర్ మండలంలో..

మాక్లూర్, సెప్టెంబర్ 11: మండలంలోని దాస్‌నగర్ నుంచి మెట్టు వరకు గణేశ్ నిమజ్జన ఏర్పాట్లను తహసీల్దార్ శేఖర్ ఆధ్వర్యంలో పరిశీలించారు. అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగించే ఏర్పాట్లు చేశారు. ఎస్సై రాజశేఖర్, ఎంపీవో శ్రీనివాస్, కార్యదర్శి రాకేశ్, విద్యుత్ అధికారులు గోపాల స్వామి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రుద్రూర్‌లో..

రుద్రూర్, సెప్టెంబర్ 11: రుద్రూర్ చెరువు కట్ట వద్ద వినాయక నిమజ్జన ఏర్పాట్లను ఎస్సై సాయన్న, ఎంపీడీవో సురేశ్‌బాబు, తహసీల్దార్ వెంకటేశం, రుద్రూర్ పంచాయతీ కార్యదర్శి గంగాధర్ పరిశీలించారు. మండల కేంద్రంతోపాటు చిక్కడ్‌పల్లి, అంబంలో కొన్ని వినాయకులను బుధవారం నిమజ్జనం చేశారు.

వరద బాధితులకు ఆర్థిక సహాయం

ఆర్మూర్ టౌన్, సెప్టెంబర్ 11: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఖమ్మంలో వరదతో నష్టపోయిన వారికి ఆర్మూర్‌లోని జర్నలిస్ట్ కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు అండగా నిలిచారు. ఈ మేరకు వారు రూ.11వేల విలువైన చెక్కును ఆర్డీవో రాజాగౌడ్‌కు బుధవారం అందజేశారు. కార్యక్రమంలో కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు సుంకె శ్రీనివాస్, కొక్కెర భూమన్న, సత్యనారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులకు శిక్షణ

జిల్లా స్థాయి క్రీడాకారులతో ఎస్సై విక్రమ్

మోర్తాడ్, సెప్టెంబర్ 11: సికింద్రాబాద్‌లో 14, 15వ తేదీల్లో నిర్వహించే రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొనే సబ్ జూనియర్ జిల్లా క్రీడాకారులకు మోర్తాడ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం శిక్షణను ప్ర